**పత్రికా ప్రకటన**

**తేది.16.02.2018.**

# కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

విజయవాడ సిటీ, నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ఫ్యాక్టరీని నడుపుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ది.16.02.2018న సూరంపల్లి గ్రామం శివారు ప్రాంతంలో నార్త్ జోన్ ఏసిపి శ్రీమతి శ్రావణీ గారి పర్యవేక్షణలో నున్న ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎమ్.వి.దుర్గారావు గారు మరియు వారి సిబ్బందితో నున్న గ్రామంలోని నవతా ట్రాన్స్ పోర్టు వద్ద తరలించటానికి సిద్దంగా ఉన్న కల్తీ నెయ్యి ప్యాకెట్‌లను కలిగిన సుమారు 66 బాక్సులను గుర్తించడం జరిగింది. వాటి విలువ సుమారు రూ.6,00,000 వాటిని స్వాదీనం చేసుకోని వాటిని తరలించుచున్న ఇద్దరు నిందితులైన **1) పోకీపల్లి వెంకటేశ్వర రావు, 2) చిత్తూరి సీతారమయ్యలను** అదుపులోకి తీసుకుని విచారించగా ప్రదాన నిందితుడైన **అనిల్ కుమార్** అనే వ్యక్తి అక్రమంగా అనుమతి లేకుండా సూరంపల్లి గ్రామ శివారు ప్రాంతంలో కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నందున సదరు ఫ్యాక్టరీని సీజుచేసి ప్రధాన నిందుతుని పట్టుకొను నిమిత్తం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ సందర్భంగా కల్తీ నెయ్యి తయారీ చేయు నిందితులు గుర్తించి పట్టు కొవడంలో కృషిచేసిన నున్న పోలీస్‌స్టేషన్ సిబ్బందిని నార్త్ జోన్ ఏసిపి శ్రీమతి శ్రావణీ గారు అభినందించినారు.

--xx--